కేసీఆర్‌కు ఘన స్వాగతం

కార్యకర్తలకు అభివాదం చేసిన బీఆర్ఎస్ అధినేత

వర్ధన్నపేటలో కార్యకర్తలకు బస్సులో నుంచి అభివాదం చేస్తున్న మాజీ సీఎం కేసీఆర్

వర్ధన్నపేట/రాయపర్తి/ఐనవోలు, ఏప్రిల్ 29 : బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు నాయకులు, కార్యకర్తలు వర్ధన్నపేట, రాయపర్తిలో సోమవారం ఘన స్వాగతం పలికారు. ఎంపీ ఎన్నికల నేపథ్యంలో కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్ర సోమవారం ఖమ్మంకు వర్ధన్నపేట, రాయపర్తి మీదుగా వెళ్లింది. పార్టీ శ్రేణులు వర్ధన్నపేట వివేకానంద సెంటర్‌కు చేరుకొని కేసీఆర్ బస్సుకు ఘన స్వాగతం పలికారు. బస్సులో నుంచే కేసీఆర్ అభివాదం చేశారు. బస్సులో కేసీఆర్ కనిపించడంతో కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పూలు చల్లుతూ కేసీఆర్‌ను స్వాగతించారు. బస్సులో సీఎం కేసీఆర్ వెంట ఉన్న మాజీ మంత్రి దయాకర్‌రావు, నాయకులు ఉన్నారు. కేసీఆర్ బస్సు వర్ధన్నపేటకు వస్తున్నదని తెలిసిన మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వర్ధన్నపేటకు చేరుకున్నారు. కార్యకర్తలకు అభివాదం చేసిన కేసీఆర్ నేరుగా రాయపర్తి, తొర్రూరు మీదుగా ఖమ్మం వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అప్పారావు, జడ్పీటీసీ మార్గం భిక్షపతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, రాయపర్తిలో బిల్ల సుధీర్‌రెడ్డి, గారె నర్సయ్య, ఎండీ నయీం పాల్గొన్నారు. పున్నేలు క్రాస్‌వద్ద జడ్పీ కోఆప్షన్ ఉస్మాన్‌అలీ, సొసైటీ వైస్ చైర్మన్ చందర్‌రావు, ఎంపీటీసీ కడ్దూరి రాజు, మాజీ సర్పంచ్‌లు, నాయకులు చాంద్‌పాషా, పూర్ణచందర్‌రావు, రాజేశ్వర్‌రావు, గూడ అనిల్, బొల్ల అనిల్, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు షో విజయవంతం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు

బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేశ్

కాజీపేట, ఏప్రిల్ 29 : జిల్లాలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌చేపట్టిన రోడ్డు షోను విజయవంతం చేసిన ప్రజలకు పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేశ్ కృతజ్ఞతలు తెలిపారు. కాజీపేట బాపూజీనగర్‌లో సోమవారం ఆయన మాట్లాడుతూ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల తిరుగుబాటు మొదలైందన్నారు. బీఆర్ఎస్ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు శిరుమల్ల దశరథం, ఎండీ అష్టల్, గాజుల విజయ్, గబ్బెట కరుణ్ పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ లీగల్ సెల్ నాయకులు

కేసీఆర్‌తో లీగల్ సెల్ నాయకులు

వరంగల్ లీగల్/కాశీబుగ్గ, ఏప్రిల్ 29 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వరంగల్ బస్సు యాత్రలో భాగంగా హంటర్ రోడ్డులోని మాజీ మంత్రి కెప్టెన్ లక్ష్మీకాంతారావు నివాసంలో బస చేశారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ లీగల్ సెల్ న్యాయవాదులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఓరుగల్లు ఉద్యమ న్యాయవాదుల సేవలను మరువలేమని, ప్రతి ఒక్కరిని పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని కేసీఆర్ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ లీగల్ సెల్ న్యాయవాదులు గుర్రాల వినోద్‌కుమార్, వసంత్ యాదవ్, ములుగూరి రంజిత్, కిరణ్, మహేశ్ పటేల్, శ్రీరామ్, రవి, వేణు, అరుణ, ఉషా పాల్గొన్నారు. అలాగే, బీఆర్ఎస్ వర్ధన్నపేట డివిజన్ ఫోరం అధ్యక్షుడు, వరంగల్ పీఏసీఎస్ డైరెక్టర్ నేరెళ్ల రాజు కూడా కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

కులం పేరుతో దూషించిన వ్యక్తికి రిమాండ్

ఖిలావరంగల్, ఏప్రిల్ 29: భూమిని కబ్జా చేసి కులం పేరుతో దూషించిన వ్యక్తిని మిల్స్‌కాలనీ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వరంగల్ ఏసీపీ నందిరాం కథనం ప్రకారం.. ఉర్సు కుర్మవాడకు చెందిన పసునూరి అరవింద్‌కు సంబంధించిన 212 గజాల స్థలాన్ని ఎల్లాస్వామి, ఎలిషా, విక్రమ్, బాలకృష్ణ ఫిబ్రవరి 12న స్థానిక నాయకుడు మరుపల్ల రవి సహకారంతో కబ్జా చేశారు. స్థలాన్ని ఖాళీ చేయకపోతే చంపుతామని కులం పేరుతో దూషించాడని బాధితుడు అరవింద్ ఫిర్యాదు చేయడంతో మరుపల్ల రవిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి అతడిని రిమాండ్‌కు తరలించారు.

మరుపల్లి రవి అరెస్టును ఖండిస్తున్నాం : నన్నపునేని

వరంగల్ లీగల్, ఏప్రిల్ 29 : ప్రజా నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు, 40వ డివిజన్ కార్పొరేటర్ మరిపల్ల రవి అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ పేర్కొన్నారు. సోమవారం అట్రాసిటీ చట్టం కింద రవిని మిల్స్ కాలనీ పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు తీసుకురాగా, కోర్టు వద్ద ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి పరిపాలన చేతకాక ప్రజా నాయకులపై అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఇటువంటి ఎన్నో ఘటనలను చూశామని, మరింత కసితో ప్రజల పక్షాన నిలిచి పాలక పక్షాన్ని నిలదీస్తామన్నారు.

ఆర్ట్స్ కాలేజీ వార్షిక నివేదిక విడుదల

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 29 : సుబేదారిలోని ఆర్ట్స్ కాలేజీ వార్షిక నివేదికను సోమవారం వీసీ తాటికొండ రమేశ్ ఆవిష్కరించారు. నేషనల్ అసెస్మెంట్ అక్రిడేషన్ కళాశాలను సందర్శించినప్పుడు వార్షిక నివేదికలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కాలేజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, కళాశాల పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ రక్కి రెడ్డి ఆదిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ పుల్లా రమేశ్, సహాయక రిజిస్ట్రార్ సరళాదేవి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, **SWAPANASREE YELLENKI,** R/o. H.No. 3-339, Main Road, Parkal, Warangal, Hanumakonda, 506164, T.S., Changed My Name as **YERRA SWAPNA SRI.**
NTW-00

CHANGE OF NAME

★I, **ADAPA ROJA** R/O H.NO. 22-8-52, DOCTORS COLONY 2, DESHAIPET, WARANGAL, TS. Changed My Name As GATLA MANASA W/o. GATLA RAVINDER.
NT-327809

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899
NT-311840

జాబ్ గ్యారంటీ

★మన జిల్లాలోని నూతనంగా ప్రారంభించిన ప్రముఖ కంపనీలలో జాబ్ చేయుటకు హెల్పర్స్, సూపర్ వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్లు, టీం లీడర్స్ కావలెను. జీతం: 15,000/- to 21,000/- రూం+భోజనం కలదు. సెల్: 8121287441.
NTW-00

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

కడియం మోసగాడు.. అరూరి మాయగాడు

- కాంగ్రెస్, బీజేపీ తెలంగాణ వ్యతిరేక పార్టీలు
- పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీలకు బుద్ధి చెప్పాలి
- వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి సుధీర్ కుమార్
- కాంగ్రెస్ బీజేపీ అభ్యర్థుల ఓటమి ఖాయం
- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి


పరకాల : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి సుధీర్ కుమార్, పక్కన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, ఏప్రిల్ 29 : కడియం శ్రీహరి మోసగాడని, అరూరి రమేశ్ మాయగాడని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీకు బుద్ధి చెప్పేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుధీర్ కుమార్ అన్నారు. పరకాలలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తేనే కేంద్రంలో తెలంగాణవాదం నిలుస్తుందని, లేదంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తాయన్నారు. కేంద్రంలోని బీజేపీ రాష్ట్రానికి చేసిందేమీ లేదన్నారు. బీఆర్ఎస్‌లో పదవులు అనుభవించి కడియం కాంగ్రెస్‌లో చేరి మోసానికి కేరాఫ్‌గా నిలిచిడాన్నారు. బీఆర్ఎస్ నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అరూరి అధికార దాహంతోనే బీజేపీ తరుపున పోటీ చేస్తున్నాడని విమర్శించారు. చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమి ఖాయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, నేతలు బండి సారంగపాణి, నేతాని శ్రీనివాస్‌రెడ్డి, చందుపట్ల సాయి తిరుపతిరెడ్డి, శనిగరపు రజినీనవీన్ పాల్గొన్నారు.

తెలంగాణ రియల్ ఫైటర్ కేసీఆర్

శాయంపేట : తెలంగాణ కోసం పోరాడే రియల్ ఫైటర్ కేసీఆర్ మాత్రమేనని, ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని పెద్దకోడెపాక, మైలారం, పత్తిపాక, హుస్సేన్‌పల్లి గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఆయన బీఆర్ఎస్ అభ్యర్థి మారెపల్లి సుధీర్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో తాగునీటి కష్టాలు, సాగునీటి ఇబ్బందులు ఎన్నడూ తలెత్తలేదన్నారు. కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు గోదావరి జలాలను సముద్రం పాలు చేసి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్వీర్య ప్రాజెక్టుగా చూపించి రైతులకు నీళ్లు ఇవ్వకుండా నిండా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఓటు వేయాలో ఆలోచించాలన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి మాట్లాడుతూ ప్రజలకు న్యాయం జరగాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతుగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మండలాధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి, నాయకులు రాంశెట్టి లక్ష్మిరెడ్డి, గంట శ్యాంసుందర్‌రెడ్డి, అమ్మ అశోక్ పాల్గొన్నారు.

గులాబీ జెండా ఎగరేద్దాం..

కరీమాబాద్ : పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్‌లో గులాబీ జెండా ఎగురవేయాలని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. 41వ డివిజన్‌లో బూత్ కమిటీల నియామక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలన్నారు. తూర్పు నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీ అందించాలన్నారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోతే వదిలి పెట్టమన్నారు. సమావేశంలో బజ్జూరి రవి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

శాయంపేట : ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, గండ్ర జ్యోతి

కలిమాబాద్ : బూత్ కమిటీల సమావేశంలో మాట్లాడుతున్న తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

చెట్టు మీద పడి ఒకరి మృతి

నర్సంపేట, ఏప్రిల్ 29: చెట్టును నరికే క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టు మీద పడి ఒకరు మృతి చెందిన ఘటన సోమవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. నర్సంపేట కమలాపురానికి చెందిన ముత్తినేని శ్రీనివాస్(50) చెట్టును నరుకుతుండగా తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. శ్రీనివాస్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. పోలీసు వెళ్లి పరిశీలించి శవాన్ని నర్సంపేట పోస్టుమార్టానికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైద్యం వికటించి ఒకరు..

వర్ధన్నపేట, ఏప్రిల్ 29 : పట్టణానికి చెందిన ఓ ఆర్ఎంపీ వైద్యుడు చేసిన వైద్యం వికటించడంతో ఒకరు మృతి చెందిన ఘటన సోమవారం జరిగింది. ఎస్సై ప్రవీణ్‌కుమార్, మృతుడి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గీత కార్మికుడు కత్తి నవీన్(28) ఈనెల 26న నీరసంగా ఉండడంతో ఫిరంగి గడ్డకు చెందిన ఆర్ఎంపీ వద్దకు వెళ్లాడు. నవీన్‌కు ఆర్ఎంపీ గ్లూకోస్‌లు ఎక్కించడంతో పాటు ఇంజక్షన్లు వేశాడు. దీంతో నవీన్ పరిస్థితి విషమించడంతో వరంగల్‌లోని ప్రైవేట్ దవాఖానలో చేర్పించారు. చికిత్స పొందుతూ అతడు మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

రైలు నుంచి జారిపడి వ్యక్తి..

కమలాపూర్, ఏప్రిల్ 29 : ఉప్పల్ రైల్వే స్టేషన్‌లో ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ నుంచి జారి పడిన మెంగోలు బాబు(49)మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. హైదరాబాద్ గౌలిపురకు చెందిన బాబు సికింద్రాబాద్ నుంచి బెల్లంపల్లికి ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌లో వెళ్తున్నాడు. ఉప్పల్ రైల్వే స్టేషన్‌లో రైలు నుంచి జారి పడడంతో తీవ్రగాయాలయ్యాయి. వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించగా మృతి చెందినట్లు చెప్పారు.

హత్య కేసులో నిందితుల అరెస్టు

నయీంనగర్, ఏప్రిల్ 29 : హత్య కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. సీఐ సంజీవ్ కథనం ప్రకారం.. పెగడపల్లికి చెందిన పేరం మొగిళి అతడి చిన్న కుమారుడు పేరం శ్రీనివాస్‌ను ఇద్దరు కొట్టారని ఈ నెల 24న ఫిర్యాదు చేశారు. అదే రోజు సాయంత్రం శ్రీనివాస్ మృతి చెందడం తో ఎస్సై బొజ్జ రవీందర్ దర్యాప్తు చేపట్టారు. పేరం రవీందర్ ఇంట్లో శ్రీనివాస్ ప్లంబింగ్ పనులు చేశాడు. కొన్ని సామాన్లను దాచిపెట్టగా, విషయం తెలిసి పేరం రవీందర్ అతడి తమ్ముడు శ్రీనివాస్.. పేరం శ్రీనివాస్‌ను చితకబాదారు. వారి నుంచి శ్రీనివాస్ తప్పించుకుని జరిగిన విషయం ఇంట్లో వారికి చెప్పాడు. మరుసటి రోజు స్పృహ కోల్పోగా ఎంజీఎం దవాఖానలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఈ నెల 26న మృతి చెందాడు. కాగా, నిందితులు పేరం రవీందర్, శ్రీనివాస్‌ను సోమవారం అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు.

గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు..

ఖిలావరంగల్, ఏప్రిల్ 29 : గంజాయిని తరలిస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. సీఐ మల్లయ్య కథనం ప్రకారం.. రంగశాయిపేటకు చెందిన జేసీబీ డ్రైవర్ సంపంగి రాకేశ్(19), మంగలమ్మకుంటకు చెందిన ఊబిది వంశీకృష్ణ (17) భద్రాచలంలో తక్కువ ధరకు 5.700కిలోల గంజాయిని కొనుగోలు చేసి వరంగల్‌కు వస్తున్నారు. ఆర్టీవో జంక్షన్‌లో వాహన తనిఖీలో ఇద్దరు పట్టుబడ్డారు. వారి నుంచి గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. అలాగే, అండర్ బ్రిడ్జి వద్ద చేపట్టిన వాహన తనిఖీల్లో శివనగర్‌కు చెందిన కొక్కు తిరుమలరావు నుంచి రూ.1.38లక్షల నగదును సీజ్ చేశారు.

'ఓపెన్' పరీక్షల్లో విద్యార్థి డిబార్

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 29 : ఓపెన్ పదో తరగతి, ఇంటర్ పరీక్షల నేపథ్యంలో జిల్లాలోని టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ గర్ల్స్ రెసిడెన్షియల్ ఏ,బీ సెంటర్లను వరంగల్ జిల్లా అబ్జర్వర్ పెగడ రాజీవ్ పరిశీలించారు. ఏ సెంటర్‌లో ఓ విద్యార్థిని మాల్ ప్రాక్టీస్ కింద బుక్ చేయగా, ఒక ఇన్విజిలేటర్‌ను రిలీవ్ చేసినట్లు డీఈవో అబ్దుల్‌హై, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ మురాల శంకర్‌రావు తెలిపారు. ములుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కూడా ఒక ఇన్విజిలేటర్‌ను రిలీవ్ చేసినట్లు తెలిపారు.

కవిత గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేయాలి

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

ఖానాపురం, ఏప్రిల్ 29 : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోసం కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేయాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు. మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మండలంలోని 9 ఎంపీటీసీల పరిధిలో బీఆర్ఎస్ కార్యకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో పాకాలకు గోదావరి జలాలను తీసుకువచ్చి రెండు పంటలు పండించుకున్నామన్నారు. పాకాల ప్రాజెక్ట్ బూటకమన్న కాంగ్రెస్ నాయకులు అదే ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు ఇస్తూ ఫోజులు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. ధాన్యానికి రూ.500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రిని కలువలేని ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని ఏం అభివృద్ధి చేస్తాడని ప్రశ్నించారు. నియోజకవర్గ సమస్యలను సీఎం, మంత్రులకు చెప్పలేని స్థితిలో ఎమ్మెల్యే, స్థానిక నాయకత్వం ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నర్సంపేటలో పైరవీకారుల అరాచకాలు పెరిగాయని ఆరోపించారు. గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసగించిన కాంగ్రెస్ అసలు నైజం 5 నెలల్లోనే బయటపడిందన్నారు. ప్రజలు ఆలోచించి ఓటెయ్యాలని పిలుపునిచ్చారు. మాలోత్ కవితను గెలిపించుకుంటే మన సమస్యల పరిష్కారానికి గొంతుకగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్,ఎంపీపీ ప్రకాశ్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మీ వెంకటనర్సయ్య, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, గ్రామ అధ్యక్షులు, ఆర్ఎస్ఎస్ కన్వీనర్లు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకే గుర్తుల కేటాయింపు : ప్రావీణ్య

మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి ప్రావీణ్య

ఖిలావరంగల్, ఏప్రిల్ 29 : ఎన్నికల సంఘం నిబంధనల మేరకే అభ్యర్థులకు గుర్తుల కేటాయించినట్లు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం ఆర్వో పీ ప్రావీణ్య స్పష్టం చేశారు. సోమవారం వరంగల్ కలెక్టరేట్‌లో కేంద్ర సాధారణ ఎన్నికల పరిశీలకుడు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ సమక్షంలో అభ్యర్థులకు గుర్తులు కేటాయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల సంఘం సూచనల మేరకు తెలుగు అక్షరమాల ప్రామాణికంగా గుర్తులు కేటాయించినట్లు తెలిపారు. ఒకే గుర్తును ప్రతిపాదించిన ఇద్దరు అభ్యర్థులకు డ్రా ద్వారా సింబల్ కేటాయించినట్లు చెప్పారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని ఎన్నికల సాధారణ పరిశీలకుడు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్, ఎన్నికల వ్యయ పరిశీలకులు ఏ దిలిబన్, ధీరజ్ సింగా కోరారు. వరంగల్ కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. అభ్యర్థులు నిబంధనలకు లోబడి ప్రచారం చేసుకోవాలన్నారు. ఉల్లంఘిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్ మీడియా వేదికగా ఫేక్ న్యూస్, శాంతి భద్రతలను విఘాతం కలిగించే పోస్టులు పెట్టవద్దన్నారు. సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు వచ్చిన గంటలోపు చర్యలు తీసుకుంటామన్నారు. అదనపు ఆర్వో సంధ్యారాణి, ఏఆర్వోలు కే శ్రీనివాస్, డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, రాధికాగుప్తా, పీయూశ్ కుమార్, డీఎస్ వెంకన్న, రోహిత్ సింగ్, కే శ్రీనివాస్, నారాయణ, వెంకటయ్య, మంగీలాల్, సిడాం దత్తు, కే వెంకటేశ్వర్లు, ఎన్నికల పోలీస్ నోడల్ అధికారులు, ఎంపీ అభ్యర్థులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి : కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ, ఏప్రిల్ 29 : ప్రతి ఓటరు ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం ఉదయం సుబేదారిలోని ఆర్ట్స్ కళాశాలలో స్వీప్ ఆధ్వర్యంలో వాకర్స్‌కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాకర్స్ ఓటు వేయడమే కాకుండా చుట్టుపక్కల వారు ఓటు వేసేలా కృషి చేయాలన్నారు. అదనపు డీఆర్డీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే, హంటర్ రోడ్డులోని సైన్ జూనియర్ కళాశాలలో స్వీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కూడా కలెక్టర్ పాల్గొన్నారు. విద్యార్థులు పాల్గొంటున్న మాక్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. అదనపు కలెక్టర్ రాధికాగుప్తా, డీఐఈవో గోపాల్, డీఈవో అబ్దుల్ హై, కళాశాల చైర్మన్ కుమార్ పాల్గొన్నారు. కాగా, కుమార్‌పల్లి, రెడ్డికాలనీలో మెప్మా) ఆధ్వర్యంలో ఓటరు చైతన్య కార్యక్రమం నిర్వహించారు. మహిళా సంఘాల సభ్యులు, ఆర్పీలు ఇంటింటా తిరుగుతూ ఓటర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మెప్మా పీడీ భద్రూనాయక్, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి మేన శ్రీను, మెప్మా డీఎంసీ రజితారాణి, ఏడీఎంసీ వెంకట్ పాల్గొన్నారు.

అరూరి భూ కబ్జాలు చేశాడు : కడియం శ్రీహరి

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 29 : అరూరి రమేశ్ వరంగల్ చుట్టూ వందల ఎకరాలు భూములు కబ్జా చేశాడని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం హనుమకొండలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. అరూరి అమాయకులను బెదిరించి బ్లాక్‌మెయిల్ చేస్తూ భూ కబ్జాలు చేశాడని, ఇలాంటి దుర్మార్గుడిని వదిలిపెట్టవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. మతాలు, కులాల మధ్య చిచ్చుపెట్టే బీజేపీతో ప్రమాదం పొంచి ఉందని ప్రజలు గ్రహించాలన్నారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కిషన్‌రెడ్డి జిల్లాకు తీసుకొచ్చింది ఏమీ లేదని, అరూరికి మందకృష్ణ ఓటు వేయమనడం సిగ్గుచేటని, తన ప్లాట్ కబ్జా చేశాడని చెప్పి ఇప్పుడు ఓటు వేమంటున్నాడని మండిపడ్డారు. రాముడి పేరుతో బీజేపీకి ఓట్లు పడవన్నారు. రూ.వేల కోట్లు అదానీ, అంబానీలకు కట్టబెడుతూ సోషల్ మీడియాలో అబద్దాలను నిజంగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో నగర మాజీ అధ్యక్షుడు తాటికొట్టి విద్యాసాగర్, కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, రాజుయాదవ్, సతీష్ పాల్గొన్నారు.

'బీజేపీ ఏజెంటు మంద కృష్ణ మాదిగ'

గీసుగొండ, ఏప్రిల్ 29 : బీజేపీ పార్టీకి ఏజెంటుగా మంద కృష్ణ మాదిగ వ్యవహరిస్తున్నాడని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని కోనాయిమాకుల